క్లుప్తంగా

నేత్రపర్వంగా మల్లన్న తిరువీధి, చక్రతీర్థ స్నానాలు



తిరువీధిలో మల్లికార్జునస్వామి

టెక్కలి: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రావివలసలోని ఎండల మల్లికార్జునస్వామికి సోమవారం నేత్రపర్వంగా తిరువీధి, చక్రతీర్థ స్నానాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎస్.సుధాకర్, ఈవో వి.రాధాకృష్ణ, సర్పంచ్ ఎస్.బాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడ ఎం.కిశోర్‌తో పాటు అర్చకులు రామకృష్ణ, యుగంధర్, మోహన్ నేతృత్వంలో స్వామి వారికి తిరువీధి చేపట్టారు. ఈ సందర్భంగా నరసన్నపేటకు చెందిన హారిక కోలాటం బృందం చేసిన నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

ప్రభుత్వ పథకాలపై ప్రచారం

మందస: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని పలువురు నాయకులు అన్నారు. భైరిసారంగపురం పంచాయతీ రాధాకృష్ణపురంలో గ్రామంలో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభుత్వం అందజేసిన పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించారు. అర్హులైన ప్రతీ కుటుంబానికీ ప్రభుత్వం మేలు చేసిందన్నారు. పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుసిరి తాతయ్య, నాయకులు పాందూరు మన్మథరావు, వల్లభ చంద్రశేఖరం, లోళ్ల జగన్నాథరావు, దూర్వాసులు, వల్లభ అశోక్, వలంటీరు గుసిరి జీవన్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు

టెక్కలి రూరల్: యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని టెక్కలి ఎస్సై–2 వెంకటేశ్వరరావు అన్నారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–2 ఆధ్వర్యంలో రావివలస గ్రామంలో మూడో రోజు సేవా కార్యక్రమాలు సోమవారం కొనసాగాయి. ఇందులో భాగంగా నిర్వహించిన అవగాహనలో ఎస్సై మాట్లాడుతూ.. యువత మత్తుకు దూరంగా ఉండాలని, విలువైన భవిషత్ కోసం ఇప్పటి నుంచే సక్రమమైన మార్గంలో ప్రయాణించాలని సూచించారు. ప్రతి అడుగును ఆలోచించి వేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వి.ల్యూక్‌పాల్ పాల్గొన్నారు.

సిద్ధం కిట్లు పంపిణీ

కోటబొమ్మాళి: దుప్పలపాడులో 'మేము సిద్ధం –మాబూత్ సిద్ధం' కార్యక్రమాన్ని ఏఎంసీ వైస్ చైర్మన్ బొడ్డు వెంకటరమణతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు, మండల పార్టీ కన్వీనర్ నూక సత్తిరాజు, సర్పంచ్ గురువెల్లి సూర్యప్రకాశరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, నాయకులు హనుమంతు శేషగిరి, తత్ర కామినాయుడు, నేతింటి అప్పలస్వామి, కోతి ఇన్నారావు, ఎస్.వి.రమణ, కవిటి రామరాజు, సుంకరి జనార్ధన, బమ్మిడి శ్రీనివాస్, మెట్టు వాసు, రాంపాత్రుని శివారెడ్డి ఉన్నారు.

సావిత్రి కిడ్నీ సెంటర్, డయాలసిస్ యూనిట్ ప్రారంభం



డయాలసిస్ మిషన్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ దంతం భీమారావు

కాశీబుగ్గ: పలాస పరిసర ప్రాంతాల్లో 30 ఏళ్లుగా పేద, మధ్యతరగతి వారికి అతితక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్నామని సుస్రుత నర్సింగ్ హోం డైరెక్టర్ డాక్టర్ దంతం భీమారావు చెప్పారు. కాశీబుగ్గ కేటీరోడ్డులో ఉన్న ఆస్పత్రిలో సావిత్రి కిడ్నీ సెంటర్, డయాలసిస్ యూనిట్‌ను సోమవారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యవసర పరిస్థితిలో కిడ్నీ రోగులకు నెఫ్రాలజిస్టులు అందుబాటులో ఉంటారన్నారు. డాక్టర్ రాజేష్ యర్ర, డాక్టర్ అనూష నల్ల సేవలు అందించడానికి ఉన్నారని చెప్పారు. అన్ని సౌకర్యాలతో డయాలసిస్ సేవలు అందిస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యాంసుందర శివాజీ పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాం.. ఆదరించండి..

ఇచ్ఛాపురం రూరల్: జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని.. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. మండపల్లిలో కోటి రూపాయలతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, జగనన్న పాలవెల్లువ కేంద్రం, హెల్త్‌సెంటర్‌ను సోమవారం ప్రారంభించి మాట్లాడారు. అనంతరం నాలుగో విడత వైఎస్సార్ చేయూత చెక్కుని మహిళలకు అందజేశారు. జెడ్పీచైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాస్, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ పిట్ట శశిరేఖ ఉన్నారు.

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

● మంత్రి డాక్టర్ అప్పలరాజు



మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు రూరల్: వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. అక్కుపల్లిలో నాడు–నేడు పథకంలో భాగంగా రూ.1.85 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయంలో నిర్వీర్యమైన వైద్య రంగాన్ని ప్రజలకు చేరువ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. ప్రజారోగ్యం కోసం ఫ్యామిలీ ఫిజిషన్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఇంటింటికి వైద్యులు వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ఉద్దాన ప్రాంతంలో రూ.180 కోట్ల వ్యయంతో కిడ్నీ రిసెర్చ్ సెంటర్, 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించామన్నారు. అలాగే రూ. 100 కోట్లతో పీహెచ్‌సీలను, విలేజ్ క్లినిక్‌లను నిర్మిస్తున్నామని, రూ.5 కోట్లతో పలాస సీహెచ్‌సీలను అధునికీకరించామన్నారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడానికి రూ.5 లక్షల ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు ప్రభుత్వం పెంచిందన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వైద్యులు ప్రజలకు సేవలు అందించాలన్నారు. గత టీడీపీ పాలనలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన మందులు, వైద్య పరికరాలు, వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులు సర్కార్ ఆస్పత్రుల వైపు చూసే దాఖలాలు కరువయ్యావన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసిందన్నారు. చంద్రబాబు మాయమాటలు చెప్పే నాయకుడైతే.. జగన్ మంచి పాలన అందించే నాయకుడన్నారు. రానున్న ఎన్నికల్లో మనందరి ప్రభుత్వ పాలన కావాలంటే ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని అకాంక్షించే జగన్‌ను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, సర్పంచ్ లండ లోలాక్షి, ఎంపీటీసీ సభ్యురాలు మద్దు పరమేశ్వరి, మాజీ సర్పంచ్ లండ రామలింగం, ఉప సర్పంచ్ కోడ సోమేశ్వరరావు, పార్టీ నాయకులు మోదలవలస మన్మథరావు, మద్దు రాంప్రసాద్, బత్తిని లక్ష్మీనారాయణ, వడ్డి కరుణాకర్, ఎం.యోగి, భూపతి, మద్దు నాగేశ్వరరావు, రమేష్, లక్ష్మణ్, సుధీర్, జోగి అప్పారావు, వైద్యులు విజయ్‌కుమార్, ఎన్జీవో నాయకులు బోనేల గోపాల్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనులు

● టీడీపీ నాయకులవి అసత్య ప్రచారాలు
● రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం
● గిరిజన నాయకుల హెచ్చరిక



మాట్లాడుతున్న గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులు

మందస: గిరిజనులంతా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోనే ఉన్నారని, పాచికలు పారక టీడీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేసుకుంటున్నారని పలువురు గిరిజన ప్రజాప్రతినిధులు అన్నారు. మండలంలోని టంగరాపుట్టి గ్రామంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గిరిజనులు ఎప్పుడూ టీడీపీ వ్యతిరేకులేనన్నారు. ఇటీవల గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తున్న గౌతు శిరీషా, టీడీపీ నాయకులు గిరిజనుల నుంచి స్పందన లేకపోవడంతో ఆ పార్టీ కార్యకర్తలకే కండువాలు వేసి, పార్టీలో చేరారని ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని చెబుతున్న గౌతు కుటుంబం ఇటువంటి నీచమైన రాజకీయాలకు దిగజారడం విచారకరమన్నారు. రానున్న ఎన్నికల్లో గిరిజనులు తాము ఎటు ఉన్నారో ఓటు ద్వారా చెబుతారన్నారు. ఉనికికై టీడీపీ చేస్తున్న రాజకీయాలను ముక్తకంఠంతో తాము ఖండిస్తున్నామన్నారు. వలస రాజకీయాలు చేస్తూ.. డ్రామాలాడుతున్న టీడీపీ నాయకులకు గిరిజనులు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. గిరిజనులను తప్పుదారి పట్టించడానికే టీడీపీ కుట్ర చేస్తోందన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలను గిరిజనులు నమ్మే పరిస్థితిలేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చేసేవరకు విశ్రమించమన్నారు. సమావేశంలో మాట్లాడిన వారిలో గిరిజన నాయకులు జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, సర్పంచ్‌లు సవర నవిత, సవర సుధాకర్, సవర రోజా, ఎంపీటీసీ సభ్యురాలు సవర ఢిల్లేశ్వరి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి సవర డొంబురు, నాగేశ్వరరావు, బాలకృష్ణ, సీతారాం, వసంతరావు, భాస్కరరావు, హడ్డి, వెంకటరావు, దాశరథి ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గన్న సూర్యారావు, జిల్లా కార్యదర్శి దల్లి జానకీరావురెడ్డి, నర్సింగపురం సర్పంచ్ గేదెల పద్మనాభం, పినకాన రాజు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికే పట్టం కట్టాలి



బ్రాహ్మణతర్లాలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అప్పలరాజు

పలాస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి తిరిగి ఆయనకే పట్టం కట్టాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కోరారు. బ్రాహ్మణతర్లా గ్రామంలో సోమవారం గుడ్‌మార్నింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని అన్ని వీధుల్లోనూ పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు మంత్రికి మంగళహారుతులిచ్చి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజల కోరిక మేరకు నడిమి వీధిలో బోరువెల్‌కు, పాందర వీధిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రారంభించారు. అలాగే బంటుకొత్తూరు, తర్లాకోట పంచాయతీల్లో కూడా మంత్రి పర్యటించి గ్రామ సచివాలయాన్ని, ఆర్‌బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయిక్రిష్ణ, సచివాలయ కన్వీనరు దువ్వాడ రవి, ఆయా గ్రామాల సర్పంచులు బాడాన పుష్ప, పిట్ట షణ్ముఖరావు, కొర్ల సంతోష్, మచ్చ ధనరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత

కాశీబుగ్గ: రిజిస్ట్రేషన్ చేసిన ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ సోమవారం మున్సిపాలిటీ 19వవార్డు సూదికొండలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా వక్తలు మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలకు ఉచితంగా 30 లక్షల ఇంటి పట్టాలు మంజూరు చేసిందన్నారు. వాటి అన్నింటిని ప్రస్తుతం రిజిస్ట్రేషన్ చేసి పూర్తి హక్కులు కల్పిస్తూ వారికి అందించడం ఆనందదాయకం అన్నారు. సూదికొండ సచివాలయం పరిధిలో జగనన్న ఇల్లు రిజిస్ట్రేషన్ పత్రాలు అర్హులైన సుమారు 200 మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శిష్టు బృందావతి, పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి, జిల్లా కార్యదర్శి బడగల బల్లయ్యనాయుడు, 20వార్డు ఇన్‌చార్జి అంబటి ఆనందరావు, కో–ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్, సచివాలయంల సిబ్బంది, వార్డు వలంటీర్లు పాల్గొన్నారు.

'ఆ కూటమిని ఓడించాలి'

కాశీబుగ్గ: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల కూటమిని ఓడించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర సుందరలాల్ కోరారు. పలాసలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్‌లాల్ మాట్లాడుతూ.. వంశధార శివారు ప్రాంతమైన వజ్రపుకొత్తూరు, పలాస మండలాలకు సాగునీరు అందక రైతులు నష్టపోతున్నారన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికైనా నిధులు కేటాయించి కాలువ పనులు పూర్తి చేయాలని కోరారు. సీపీఐ పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల కార్యదర్శులు మద్దిల వెంకటరమణ, ఎస్.లచ్చయ్య, వి.భాస్కరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోరు వాసుదేవరావు, ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎస్.హరికృష్ణ పాల్గొన్నారు.

పరిహారం అందజేత

నందిగాం: లఖిదాసుపురం పంచాయతీ ఉపాధి హామీ క్షేత్రసహాయకునిగా పని చేసి అనారోగ్య కారణాలతో మృతి చెందిన అనుపోజు శ్రీనివాసరావు కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షలు పరిహారం అందజేసిందని ఏపీవో నాగరాజు తెలిపారు. మృతుని భార్య చంద్రకళ ఖాతాకు ఈ సొమ్ము జమ చేసినట్లు సోమవారం చెప్పారు. పరిహారం అందేందుకు సహకరించిన స్థానిక ఉపాధిసిబ్బందికి, డ్వామా పీడీకి, ప్రభుత్వానికి చంద్రకళ కృతజ్ఞతలు తెలియజేశారు.

విజయానికి కృషి చేయాలి

కోటబొమ్మాళి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు కోరారు. మండలంలోని 27 సచివాలయాల పరిధిలోని జేసీఎస్ కన్వీనర్లకు వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సిద్ధం కిట్లను కొత్తపేటలో సోమవారం ఆయన పంపిణీ చేశారు. నాయకులు సుంకరి జనార్దన, దుక్క రామక్రిష్ణ, రెడ్డి లక్ష్మణ, రాంపాత్రుని శివారెడ్డి, మెట్టు వాసు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి సిద్ధం

టెక్కలి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి తామంతా సిద్ధంగా ఉన్నామని టెక్కలి మండలం తలగాం, పాతనౌపడ, పెద్దరోకళ్లపల్లి పంచాయతీ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నినాదాలు చేశారు. ఆయా పంచాయతీల్లో మేము సిద్ధం...మా బూత్ సిద్ధం మెటీరియల్‌ను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. రానున్న ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయానికి అహిర్నశలు శ్రమిస్తామని ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్‌లు రాంపాత్రుని అనూషారెడ్డి, దల్లి సంధ్యారాణి, ఎంపీటీసీ సభ్యుడు సుగ్గు అప్పలరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బగాది హరి, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు చింతాడ గణపతి, కిల్లి అజయ్, టి.కిరణ్, పి.వైకుంఠరావు, బి.తులసీరావు, కె.గాంధీ, జె.యోగి, డి.లోకేశ్వర్‌రెడ్డి, కె.చిన్నారావు ఉన్నారు.

మండల సమావేశంలో సమస్యల ప్రస్తావన

సంతబొమ్మాళి: మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షత సోమవారం జరిగింది. ఆర్థిక సంవత్సరం చివరలో జరిగిన ఈ సమావేశంలో పలు సమస్యలను సభ్యులు లేవనెత్తారు. వ్యవసాయశాఖపై జరిగిన చర్చలో ఏవో శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. పీఎం కిసాన్, పెండింగ్‌లో ఉన్న ధాన్యం సేకరణ సొమ్మును మరో పది రోజుల్లో జమ చేయనున్నట్టు పేర్కొన్నారు. వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు నీటిపారుదలశాఖ అధికారి మధు చెప్పారు. ఈ సందర్భంగా జల జీవన్ మిషన్‌లో వేసిన పైపులైన్ కారణంగా ధ్వంసమైన రోడ్లు మరమ్మతులు చేయలేదని పలువురు సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నాడు–నేడు పథకం ద్వారా పీహెచ్‌సీలను ఆధునికీకరించామని డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. 147 రకాల వ్యాక్సిన్లు, అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని డీజీపురం సర్పంచ్ మార్పు అశోక చక్రవర్తి కోరారు. సీతానగరం వీధి మధ్యలో ఉన్న విద్యుత్ లైన్ కారణంగా తలెత్తుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని ఎంపీటీసీ సభ్యుడు సుధాకర్ ఏఈ శివకుమార్‌ను కోరారు. బోరుభద్ర నుంచి విశాఖపట్నం మధ్య తిరిగిన ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని పలువురు సభ్యులు కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, ఏఎంసీ చైర్మన్ పుణ్యవతి, ఎంపీడీవో ఉమాసుందరి, వైస్ ఎంపీపీలు పొందర తులసమ్మ, నక్క చింతామణి పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



డిగ్రీ కళాశాల అదనపు భవనాలు ప్రారంభిస్తున్న మంత్రి అప్పలరాజు, చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు

సోంపేట: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీదిరి అప్పలరాజు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. బారువ మేజర్ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం భూమి పూజ చేశారు. బారువ మేజర్ పంచాయతీలో డిగ్రీ కళాశాల అదనపు భవనాల సముదాయాన్ని, ఆర్‌బీకేను ప్రారంభించారు. బారువలోని మహేంద్ర తనయ నదిపై రూ. 18 కోట్లు నిధులతో నిర్మాణం చేపట్టనున్న కొండిరేవు వంతెన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి శిలఫలాకాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, సోంపేట, కంచిలి ఎంపీపీలు నిమ్మన దాస్, పైల దేవదాస్‌రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, సర్పంచ్ యర్ర రజనీ, నాయకులు పాడుగు కామేష్, బుజ్జి, మాధవరావు, సత్యం, ధర్మారావు ఉన్నారు.

సచివాలయాలతో సత్ఫలితాలు



బిగొనపపుట్టుగలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రామారావు, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్

కవిటి: సచివాలయాలతో సత్ఫలితాలు వస్తున్నాయని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. గ్రామాభ్యుదయానికి రాచబాటలుగా గ్రామసచివాలు మారాయని చెప్పారు. బిగొనపపుట్టుగ, బెజ్జిపుట్టుగ గ్రామ సచివాలయాలను మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఒక్కో సచివాలయాన్ని రూ. 40 లక్షలతో పూర్తి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో రామారావు మాట్లాడుతూ.. గ్రామ సచివాలయాల వ్యవస్థతో ఉన్న ఊరిలోనే అన్ని పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక్కో సచివాలయం పరిధిలో కోట్లాది రూపాయలను లబ్ధిదారులకు నేరుగా అందించామన్నారు. మండల కన్వీనర్ కె.ప్రకాష్, వైస్ ఎంపీపీ పి.నేతాజీ, కె.గోపయ్య, సర్పంచ్‌లు బద్రి ప్రకాష్, ఎస్‌పీ నారాయణస్వామి, భద్రాచలం పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసం పోరాటం చేద్దాం

● పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్



ఉమిలాడలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: పేదల సంక్షేమాన్ని అడ్డుకోవడానికి టీడీపీ, జనసేన పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నాయని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, ఎమ్మెల్సీ, టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఈ పరిస్థితిలో పేదల సంక్షేమాన్ని కొనసాగించడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న పోరాటానికి ప్రతిఒక్కరూ సైనికుల్లా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సంతబొమ్మాళి మండలం ఉమిలాడలో గ్రామసచివాలయం, రైతు భరోసా కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం, జలజీవన్ మిషన్‌తోపాటు మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలను సోమవారం ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తిలక్ మాట్లాడుతూ.. పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న పోరాటంలో సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టీడీపీ, జనసేన కలిసి గ్రామాల్లో మోసపూరిత కార్యక్రమాలకు తెర తీస్తున్నారని దుయ్యబట్టారు. గత టీడీపీ పాలనలో గ్రామాల్లో జన్మభూమి కమిటీల కక్ష పూరిత చర్యలను మరోసారి ప్రజలకు వివరించి టీడీపీని తరిమికొట్టాలన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి అచ్చెన్నాయుడును ఈ నియోజకవర్గం నుంచి తరిమికొట్టే విధంగా ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సుగ్గు పుణ్యవతిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ కెల్లి జగన్నాయకులు, పార్టీ మండల కన్వీనర్ జీరు బాబూరావు, నాయకులు మేరుగు అప్పారావు, ఎస్.భీమారావు, పి.రవికుమార్‌రెడ్డి, పి.రామకృష్ణ, బి.మోహన్‌రెడ్డి, వై.మన్మథరావు, ఎం.భాస్కర్‌రెడ్డి, భూషణ్‌రెడ్డి, ఎస్.రాజు, రాములమ్మ, వీరాస్వామి, ఎం.నాగభూషణ్, కె.లక్ష్మి, సీహెచ్ చిన్నారావు పాల్గొన్నారు.

సీఎం జగన్ హయాంలోనే శ్రీకాకుళం అభివృద్ధి

● మంత్రి సీదిరి అప్పలరాజు



బాహుదానది వంతెన పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు, జెడ్పీ చైర్మన్ పిరియా విజయ తదితరులు

ఇచ్ఛాపురం: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి పథంలో పయనించిందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఇచ్ఛాపురం పట్టణంలో రూ. 1.60 కోట్లతో నిర్మించిన రెండు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల ప్రారంభం, రూ. 27 కోట్లతో బాహుదా నదిపై కొత్తవంతెన నిర్మాణం పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ నాయకులు మైక్ పట్టుకుంటే జిల్లాలో అభివృద్ధి జరగలేదని, ఇక్కడి వారికి ఉపాధి లేకపోవడంతో వలస వెళ్లిపోతున్నారని అర్థరహితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆంధ్ర రాష్ట్రం అవతరణ తరువాత రాష్ట్రంలో అత్యధికంగా 14 సంవత్సరాలు పరిపాలన చేసింది చంద్రబాబే అని.. అధికారంలో ఉన్నంత కాలం జిల్లాకు ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. వలసలు పెరిగాయని టీడీపీ నాయకులు చెబుతున్నారంటే వారి హయాంలో ఏమిచేయలేదని స్పష్టం అవుతుందని వ్యాఖ్యానించారు. జిల్లాలో వలసలను నివారించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మూలపేట పోర్టు నిర్మాణం పనులు శరవేగంగా జరిగేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టిసారించారని అన్నారు. వంశధార శివారు ప్రాంతాలకు సాగునీరందివ్వాలని లిఫ్ట్‌ఇరిగేషన్ పథకం ద్వారా హిరమండలం వద్ద పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. బాహుదా–వంశధార నదుల అనుసంధానం చేయాలని డిమాండ్ ఊపందుకున్న నేపథ్యంలో రాబోయే మన ప్రభుత్వంలో ఈ పనులకు శ్రీకారం చుట్టనున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సాధించిన విజయాలను జాతీయ మీడియాలో కూడా ప్రసారం చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాస్, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఏఎంసీ చైర్మన్ బాబూరావు, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు ప్రకాశరావుపట్నాయక్, రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పిలక సంతు, కడియాల ప్రకాశ్, కారింగి మోహన్‌రావు, చాట్ల తులసీదాస్, కాళ్ల సత్యం, నీలాపు ఢిల్లి, పరటి కోటి, పిలక యాదవరావు, అడిషనల్ డీఎంహెచ్‌వో ప్రసాదరావు, కమిషనర్ ఎన్.రమేష్, ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలు కుటుంబాలు చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న పేరాడ తిలక్



సోంపేట: పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న చైర్‌పర్సన్ విజయ



కవిటి: పార్టీలో చేరిన వారితో సాయిరాజ్, రామారావు

నందిగాం: కవిటిఅగ్రహారం గ్రామానికి చెందిన 15 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ సమక్షంలో స్థానిక నాయకుడు బొమ్మాళి గున్నయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో సోమవారం చేరారు. కణితూరులో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలనలో అన్నివర్గాలవారికి చేకూరుతున్న లబ్ధికి ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. అనంతరం తిలక్ మాట్లాడుతూ.. పార్టీ అభ్యర్థుల విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. పార్టీలో చేరినవారిలో దట్టి జగ్గయ్య, బర్ల నరసింహమూర్తి, పుచ్చకాయల నర్సింహమూర్తి, దాసరి మల్లేసు, వాకాడ మల్లేసు, వాకాడ ధర్మారావు, రేయి బాలకృష్ణ, సీరపు ప్రకాష్, బోర చలపతి, పుచ్చకాయల రామారావు, నెయ్యిల వనేష్, నక్క రామారావు తదితరులు ఉన్నారు.
కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, కణితి నారాయణమూర్తి, మళ్ల సీతారాం, కణితి రామచంద్రుడు, పేరాడ రమేష్, అర్జున ఉన్నారు.
సోంపేట: సోంపేట పట్టణానికి చెందిన పోలమాంబ ట్రాక్టర్ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో సోమవారం చేరారు. వారికి చైర్‌పర్సన్ విజయ, ఎంపీపీ నిమ్మన దాస్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యుడు పాడుగు కామేష్, సర్పంచ్‌లు నగిరి ప్రభావతి, తామాడ పద్మావతి ఉన్నారు.
కవిటి: బిగొనపపుట్టుగ పంచాయతీకి 15 టీడీపీ కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు కండువాలు వేసి స్వాగతం పలికారు. నాయకులు కె.ప్రకాష్, జె.యుగంధర్, దేవరాజ్‌సాహూ, బద్రి ప్రకాష్, పిరియా కృష్ణారావు, పి.నేతాజీ, పి.శేఖర్, ఎన్.బాబూరావు ఉన్నారు.

సీఎం జగన్ మహిళా పక్షపాతి

● చేయూత సంబరాల్లో ప్రజాప్రతినిధులు



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న మంత్రి అప్పలరాజు, చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. బారువ డిగ్రీ కళాశాల ఆవరణలో వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన చేయూత సంబరాలకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌతు కుటుంబం ఇచ్ఛాపురం, పలాస ప్రాంతాల్లో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. పదవులు అనుభవించారు తప్పితే ప్రజలకు సేవ చేయలేదని విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బారువ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ మాట్లాడుతూ.. సీఎం జగన్ వైఎస్సార్ చేయూత, ఆసరాతో మహిళలకు అండగా నిలిచారన్నారు. చేయూత పథకం ద్వారా మండలంలో 6,461 మంది మహిళల ఖాతాల్లో రూ. 12.11 కోట్లు జమైనట్టు పేర్కొన్నారు. నాలుగు విడతల్లో రూ. 46 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, సోంపేట, కంచిలి ఎంపీపీలు నిమ్మన దాస్, పైల దేవదాస్ రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.